# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 39 | వరంగల్ | శనివారం, 18 అక్టోబర్ 2025 | పేజీలు : 03




## పోషక ఆహార నియమాలను


# తప్పక పాటించాలి

- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు కావాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్:** ఎంఎంఆర్ గార్డెన్ లో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం ముగింపు సమావేశాన్ని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు.అంగన్వాడి సెంటర్లలో ప్రతిరోజు కోడిగుడ్లు పాలు ఇస్తున్నారని వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని తెల్లటి అన్నం తినడం వల్ల రక్తము రాదని.. ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు బిడ్డకు కనీసం మూడు సంవత్సరముల గ్యాప్ ఉండాలన్నారు. గర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలోని పాలు గుడ్లు ఆహారం తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ధాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో భాగం గా ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ మహిళలు, గర్భిణీ ల శిశువుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఈ విషయం లో హెల్త్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయము గా చాలా బాగా పని చేస్తూన్నరన్నారు.రక్తహీనత లేకుండా చూడడం లో మరింత దృష్టి పెట్టాలని గర్భిణీ లకు ఇస్తున్న ఆహారాన్ని వారు మాత్రమే తినాలని..ఇతరులు వినియోగం చేసుకోవద్దని నిర్ణిత గడువు లోపు తీసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న చిన్న పిల్లలను చూసుకోవడం లో అంగన్వాడీ టీచర్లు బాధ్యత యుతం గా ఉంటారని అందుకు వారిని అభినందించాలన్నారు.ప్రి ప్రైమరీ విద్య కి సంబందించి.. ఎలా భోదిస్తే పిల్లల కు సులభం గా అర్ధమవుతుందో అలాగే అంగన్వాడీ టీచర్లు చెప్పాలన్నారు.గ్రామాల లోని విద్యార్థులు ప్రయివేట్ పాఠశాల లకు వెళ్ళకుండా నర్సరీ స్థాయి నుండే ప్రభుత్వ పాఠశాల కు వచ్చేలా ప్రతీ టీచర్ కృషి చేయాలన్నారు.పోషణ మాసం లో భాగం గా జరిగే కార్యక్రమల ద్వారా గర్భిణీ లకు, శిశువులకి మంచి ఆరోగ్యం పట్ల అన్ని అంశాల మీద అవగాహన పెరగాలన్నారు.వ్యక్తి గత శుభ్రత, ఐరన్ టాబ్లెట్ లు వేసుకోవడం, ఫీడింగ్ విషయం లో జాగ్రత్త ల మీద అందరికి అవగాహన ఉండాలన్నారు. గర్భిణి స్థాయి నుండి బిడ్డ కు 3 సంవత్సరాలు వచ్చే వరకు ఆ మహిళ ను జాగ్రత్త గా చూసుకుంటేనే వారి ఆరోగ్యనికి మంచి పునాది వేసినట్టు అవుతుందన్నారు. ప్రతీ బుధవారం జరిగే సామ్ నామ్ సమావేశాల్లో సంబంధిత గర్భిణీ ల భర్త, అత్త మామ లను కూడా భాగస్వామ్యం చేసి గర్భిణీ ల ఆరోగ్య పరిస్థితి ని వివరించాలన్నారు.రెగ్యులర్ గా పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్.. గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ముఖ్యంగా రక్తహీనత పై లోపంపై విషయాలు చర్చించి ఐరన్ కాల్షియం టాబ్లెట్లు పండ్లు, పంపిణీ చేసారు అలాగే ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు,ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగినది.అనంతరం పోషక ఆహారం పై అవగాహన కై ఏర్పాటు చేసినటువంటి స్టాళ్లను సందర్శించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీ వో గోపిరామ్, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి సునీల్‌కు ‘భూమినేస్తం’ బిరుదు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** భూభారతి చట్టం రూపకర్త, రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు, భూమి సునీల్ గా రాష్ట్రవ్యాప్తంగా మేక సునీల్ రెడ్డి సుపరిచితుడు. ఆయన హయాంలో ఎన్నో రైతు చట్టాలు వెలుగులోకి వచ్చాయి. రైతుల కోసం ప్రత్యేకంగా న్యాయ సలహా కేంద్రాలు ఏర్పాటు చేయడంలో సైతం కీలకపాత్ర పోషించారు. భూమి సునీల్ స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామం. రైతు నేస్తం ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్ లోని ముచ్చింతల లో ఓ కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా మేక సునీల్ రెడ్డి కి బిరుదు ప్రదానం చేయనున్నారు.

## బంద్ ప్రశాంతగా

# నిర్వహించాలి

- చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించం
- తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి



**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** ఈనెల 18వ తేదీన వివిధ పార్టీలు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.బంద్ పేరుతో అవాంచనీయ సంఘటనలకు గానీ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గానీ పాల్పడినట్లయితే చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని డిజిపి అన్నారు. పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తాయని, బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని డిజిపి సూచించారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.


బంద్‌కు కాంగ్రెస్ మద్దతు 3



# రైతు సంక్షేమానికి పెద్దపీట

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంజుల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుపాలకుర్తి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ ప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలోని అయ్యగారుపల్లి కోతులబదు దుబ్బ తండా SP లక్ష్మీనారాయణ పురం మైలారం ముత్తారం గ్రామాల్లో (IKP) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ మరియు బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమార్ స్వామి మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు సౌకర్య కల్పించాలని



సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో మహిళా సంఘాలకు కేటాయించాలని వారన్నారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు మద్దతు ధరలతో పాటు బోనస్ డబ్బులు కూడా రైతుల కాదాలలో వారం రోజులపై జమ కానున్నయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని కోరారు రైస్ మిల్లర్లు దాన్యం విషయంలో రైతులను ఇబ్బందులను పెట్టొద్దని ఉన్నారు. పండించిన ధాన్యమును మధ్య దళారులకు నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలని తెలిపారు . రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి ఎవరైనా అవినీతి పాల్పడి సహించేది లేదు అని కఠిన హెచ్చరిక జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు తేమశాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలి చెల్లింపు సమయానికి జరగాలి సంబంధించిన అధికారులు ఆదేశించారు. రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ద్యేయం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతాయని, రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు పులి గణేష్ గౌడ్, మాజీ సర్పంచ్ యాకాంతరావు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిల ఆదినారాయణ, FSCS మాజీ చైర్మన్ అడ్డురి రవీందర్రావు, ఏపిఎం చంద్రశేఖర్ మార్కెట్ డైరెక్టర్ యాకన్న, స్వామి సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కుమార్ స్వామి, బానోత్ కిషన్, గుగులోత్ కిషన్ బొమ్మగాని భాస్కర్ గౌడ్, గూగులోతు అశోక్,వ్యవసాయ అధికారులు, ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# బీసీ బందును జయప్రదం చేయాలి




**పాలకుర్తి వాణి, నర్మెట :** స్థానిక సంస్థలలో బీసీలకు కల్పించిన 12 శాతం రిజర్వేషన్పై హైకోర్టు విధించిన స్టే నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, బీసీ హక్కుల పరిరక్షణ కోసం జిల్లా జీఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నేటి (శనివారం) బంధును జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నర్మెట మండల అధ్యక్షుడు గుండేటి రాంచందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ బందుకు అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. రిజర్వేషన్లు నిలిపివేయడం సామాజిక న్యాయానికి విరుద్ధమని అన్నారు. బందు పూర్తిగా శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ (గ్రామ అధ్యక్షుడు నక్కల నక్కల రవి, బీసీ సంక్షేమ సంక్షేమ సంఘం జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు క్రాంతికుమార్ బిసి సంఘాల నాయకులు బండి అశోక్, రాయరపు రాజశేఖర్, ప్రజ్ఞపురం శ్రీధర్, ప్రజ్ఞపురం నర్సింహులు, శ్రీనివాస్, యాదగిరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్ష ఎన్నికపై

# అభిప్రాయ సేకరణ

## పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా కార్వాన్ లో ఏర్పాటు చేసిన సమావేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ టీపీసీసీ అబ్జర్వర్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలలోంచి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఏఐసీసీ అబ్జర్వర్లు స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. నాయకుల అభిప్రాయాలను సేకరించి, టీపీసీసీ,ఏఐసీసీకి నివేదిక సమర్పిస్తాం. ఈ విధానం పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని మరింత



బలపరచడమే లక్ష్యం, అని అన్నారు టీపీసీసీ అబ్జర్వర్,పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ఈ కార్యక్రమం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తెస్తుంది. కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల అభిప్రాయాలను గౌరవించే పార్టీ. ప్రజలే నాయకులను నిర్ణయించాలి అన్న స్ఫూర్తితో పార్టీ ముందుకు సాగుతుంది," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పాలకుర్తి వాణి, నర్మెట :** రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మకుర్. మల్కాపేట. మచ్చుపహడ్. గండీరామారం. అమ్మాపురం



గ్రామాల్లో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ మొహసిన్ ముజ్తభ చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ లక్ష్మి తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, ఓబీసీ సేల్ రాష్ట్ర కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి భూక్య జయరాం నాయక్, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, నర్మేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలంచందర్ గౌడ్, అంగోత్ రవి, వడపల్లి రాజు, నర్మేట గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, లాలు, జడలరమేష్. పండ్ల బాలనర్సు. ప్రజ్ఞాపూరం శ్రీధర్, దేవసింగ్.రంగు కొమురయ్య గౌడ్, చందర్, కిషన్ పవన్, మోహన్, తిరుపతి, రామకృష్ణ, అంజయ్య, రాజిరెడ్డి, యాకుబ్, వెంకటేశ్వర్లు, సుదర్శన్, భూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కనకయ్య, మహిళా సంఘాలు, పాల్గొన్నారు.

పాలకుర్తి వాణి

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 18 అక్టోబర్ 2025



# పత్రికా స్వేచ్ఛపై ఏపీ ప్రభుత్వ దాడి సరికాదు

## జర్నలిస్టులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన




**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** సమాజానికి మూల స్తంభమైన మీడియాపై రాజకీయ కక్షలు సరికాదని, ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించినందుకు ఏపీ ప్రభుత్వ దాడులు హేయమైన చర్య అని సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు మీడియాపై దాడులను నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో రహదారిపై నిరసన తెలిపారు. ప్లకార్డులు చేతబూని చంద్రబాబు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సాక్షి పత్రికపై చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను వినిపించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి పత్రిక ఎడిటర్ పై వరస కేసులు నమోదు చేయడం ఆక్షేపణీయమన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే పత్రికలపై దాడులను ప్రజాస్వామిక వాదులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన నాయకులు సురేష్ నాయక్, గుగులోతు శ్రీనివాస్ నాయక్, ప్రజా సంఘాల నాయకులు దోపటి రవి, ఎడవెల్లి కుమార్, గద్దం వరుణ్, జర్నలిస్టులు మేరుగు మధు, దాసరి యాకయ్య, జిలుకర రాజు, కోతి సుధాకర్, తూటి పరశురాములు, గాదెపాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


### జనగామలో



పాలకుర్తి, జనగామ : సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ జనగామ ఆర్టీసీ చౌరస్తాలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సాక్షి దినపత్రిక, టివి జర్నలిస్టులు కొత్తపల్లి కిరణ్, సురిగల భిక్షపతి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్రగామి ఎడిటర్ కన్న పరశురాములు, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ఐజేయూ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పార్నంది వెంకటస్వామి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ఏపీ సర్కారు తన పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం హెచ్చరించారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అశోక్, ఆనంద్, హింగే మాధవరావు, లక్ష్మణరావు, వంగ శ్రీకాంత్ రెడ్డి, బండి శ్రీనివాస్, భాస్కర్, జితేందర్, ఉపేందర్, సంతోష్ కుమార్, యూసుప్, వినయ్, సుధాకర్,బాబా, జైపాల్ రెడ్డి, రమేష్, నవీన్ చారి, భాను, శ్రీను నాయక్, అశీష్, సుప్రిం, మణి, ఆఫ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు కాంగ్రెస్ మద్దతు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాలు శనివారం తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దత్తు తెలుపుతూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అన్ని మండల కేంద్రాలలో స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

# బంద్‌ను సక్సెస్ చేద్దాం..

## స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య




**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నేడు బీసీ సంఘాలు నిర్వహించబోయే పూర్తి మద్దతును మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేని విధంగా వ్యవహరిస్తోందని అన్నారు. పార్లమెంట్ లో చర్చించి చట్టం చేయాల్సిన పని శాసనసభలో చేసి నెపం ఇతరులపై వేస్తోందని విమర్శించారు. బీసీల హక్కుల కోసం జాతీయ స్థాయిలో మొదటగా పోరాడిన నాయకుడు కేసీఆర్ గారేనని పేర్కొన్నారు.

# బీసీల బందుకు బీఆర్ఎస్ మద్దతు

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం ఈ నెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీసీ బంద్ కు బీఆర్ఎస్ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నట్టు అన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంబూరు దయాకర్ రెడ్డి కుమార్తె రిషిక సాయి కిరణ్ నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.వారు నిశ్చితార్థ వేడుకలో పాల్గొని, కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి జీవితంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తంబూరు దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బంద్‌ను జయప్రదం చేయాలి

## బీఆర్ఎస్ నేత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**పాలకుర్తి వాణి, జనగామ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ని సుప్రీంకోర్టు, హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని, అభివృద్ధి నిరోధకమని, వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, బస్సులు రవాణా వ్యవస్థ స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు.

## 18న కేయూ పరిధిలో పరీక్షలు వాయిదా

**పాలకుర్తి, కేయూ క్యాంపస్ :** ఈ నెల 18న బీసీ బంద్ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో జరగాల్సిన ఎల్ఎల్బీ, బీటెక్, ఎమ్మెస్సీ 5 ఇయర్ ఇంటిగ్రేటెడ్ (బయోటెక్నాలజీ అండ్ కెమిస్ట్రీ), ఎంటెక్, సి.ఎల్ .ఐ .ఎస్ .సి (దూరవిద్య) పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ప్రకటనలో తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని, మిగతా అన్ని పరీక్షలు యథావిధిగా షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్సైట్ www.kakatiya.ac.in ను సందర్శించాలని సూచించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341